వెచ్చని నేస్తాలు..!

నగరంలో ప్రత్యేకంగా టిబెటిన్ల స్టాళ్లు

- పెరిగిన చలితో కొనుగోళ్లకు మొగ్గు
- రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్లు, మంకీ క్యాపులు, గ్లౌజుల విక్రయాలు

సండే స్పెషల్

ఖమ్మంగాంధీచౌక్: కొద్దిరోజులుగా చలి పంజా విసురుతోంది. చలి తీవ్రత పెరగడంతో చలి దుస్తులకు గిరాకీ కూడా పెరిగింది. పగలు ఎండ ఉన్నప్పటికీ చలి వాతావరణం మాత్రం ఉంటుంది. ఇక సాయంత్రం 5 గంటల నుంచి చలి తీవ్రత పెరిగి రాత్రి సమయంలో మాత్రం చలి తీవ్రత అధికంగా ఉండి ఉదయం 8 గంటల వరకు కూడా తీవ్రత తగ్గడం లేదు. సాయంత్రం నుంచి రాత్రి తెల్లవారుజామున వివిధ రకాల పనులకు వెళ్లేవారు తప్పక చలి దుస్తులు ధరించాల్సి వస్తుంది. ఈ మేరకు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన విక్రయదారులు ఖమ్మం నగరంతో పాటు పలు ప్రాంతాల్లో, రహదారుల వెంట చలి దుస్తులు విక్రయిస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో దుస్తులను విక్రయిస్తున్నారు. టిబెటిన్లు, రాజస్తానీలు ఈ సీజన్‌లో ఇక్కడకు వచ్చి ప్రత్యేకంగా చలి దుస్తులను విక్రయిస్తుంటారు. నగరంలోని పలుచోట్ల కూడా అక్కడక్కడ చిన్నస్టాళ్లను పెట్టి, వీధులు తిరుగుతూ కూడా చలి దుస్తులను విక్రయిస్తున్నారు. నవంబర్ ఆరంభం నుంచి చలి దుస్తుల విక్రయాలకు వ్యాపారులు స్టాళ్లను ఏర్పాటు చేసుకున్నారు.

టిబెటిన్లు ప్రత్యేకం..

నగరంలోని వైరా రోడ్డు పాత చేపల మార్కెట్‌లో టిబెటిన్లు ప్రత్యేకంగా చలి దుస్తుల స్టాళ్లను ఏర్పాటు చేశారు. టిబెట్‌కు చెందిన వాసులు చలి దుస్తులను ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. దాదాపు 40 ఏళ్లుగా టిబెట్ వాసులు ఈ శీతల దుస్తులను నగరంతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. 1980 కాలంలో ఆ నాటి టిబెట్ వాసులు ఉపాధి కోసం ఏ ప్రాంతాన్ని ఎంచుకొని వలస ప్రారంభించారో వారి



విక్రయిస్తున్న టిబెటియన్లు

వారసులు ఇప్పటికీ ఆ ప్రాంతాలకే ప్రతి ఏటా వలస వస్తూ శీతల దుస్తుల వ్యాపారం చేసుకుంటున్నారు. తాతల నుంచి ఖమ్మం నగరంలో వ్యాపారం చేసే కుటుంబ వారసత్వాలు ఇక్కడ వ్యాపారం కొనసాగిస్తున్నాయి. శీతాకాలం వచ్చిందంటే నాలుగు నెలలు ఆ కుటుంబాలు ఖమ్మం తమ సొంత గడ్డగా తమకు ఉపాధినిచ్చే దుస్తుల విక్రయాలను చేసుకుంటున్నారు. నగరానికి ప్రతీ ఏటా పది టిబెట్ కుటుంబాలు వలస వచ్చి వ్యాపారాలు చేసుకొని వెళ్లిపోతాయి. ఈ టిబెట్ వాసులు ఇతర కాలాల్లో కాశ్మీర్, ఢిల్లీ వంటి ప్రాంతాలకు వెళ్లి ప్రత్యేకంగా చలి దుస్తులను ఆర్డర్లు ఇచ్చి తయారు చేయించి చలి కాలంలో ఇక్కడకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఉన్ని దుస్తులు..

కొనుగోళ్లకు మొగ్గు..

పెరిగిన చలితో చలి దుస్తులకు డిమాండ్ పెరిగింది. రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్లు, ఈ క్యాప్‌లు, గ్లౌజుల విక్రయాలు పెరిగాయి. సాయంత్రం వేళల్లో విక్రయాలు అధికంగా ఉంటున్నాయి. కొందరు ప్రత్యేకంగా కుటుంబాలతో, పిల్లలతో స్టాల్స్‌కు వెళ్లి చలిదుస్తులు కొనుగోలు చేస్తున్నారు. తగిన సైజులు, ఇష్టమైన రకాలను ఎంచుకొని కొనుగోలు చేస్తున్నారు. ఉలన్‌తో తయారు చేసిన నాణ్యమైన దుస్తులను కొనుగోలు చేస్తున్నారు. ఢిల్లీ, కాశ్మీరీ రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్ల పేరిట విక్రయించే దుస్తుల కొనుగోలు బాగా పెరిగాయి. .

పెరిగిన విక్రయాలు..

రగ్గులు, స్వెటర్లు, మఫ్లర్లు, ఈ క్యాప్‌లు, గ్లౌజుల విక్రయాలు పెరిగాయి. రకాలు, నాణ్యతలను బట్టి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. రగ్గులు రూ.



స్టాళ్ల వద్ద ప్రజల సందడి

900 నుంచి రూ. 2 వేలు ఆ పైన ధరలు కూడా ఉన్నాయి. స్వెటర్లు పెద్ద వారికి రూ. 200 నుంచి రూ. 600ల వరకు, మంకీ క్యాప్‌లు రూ. 100 ఆపైన, గ్లౌజులు రూ.50 నుంచి 100ల వరకు విక్రయిస్తున్నారు. ఇక పిల్లల చలి దుస్తులు నిండుగా ఉన్నవి రూ. 300ల నుంచి రూ. 500ల వరకు విక్రయిస్తున్నారు. మహిళల స్వెటర్లు రూ. 300ల నుంచి రూ. 600ల వరకు విక్రయిస్తున్నారు.

చలి నుంచి రక్షణకు..



ప్రతీ రోజు ద్విచక్రవాహనంపై ఎర్రగడ్డ ఊరు నుంచి ఖమ్మంకు పనిపై తిరుగుతుంటా. ఆ సమయంలో చలి తీవ్రత అధికంగా ఉంటుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణం బాగా ఇబ్బందికరంగా ఉంది. దీంతో చలి నుంచి రక్షించే దుస్తులను కొనుగోలు చేశా. చలి, వానాకాలాలకు ఉపయోగపడే విధంగా జర్కిన్లు టిబెట్ వాసులు విక్రయించే స్టాళ్లలో రూ. 1,200లకు కొనుగోలు చేశా.

– శీలం కార్తీక్, నాయుడుపేట, ఖమ్మం రూరల్ మండలం

చలికి తట్టుకోలేకపోతున్నాం..



చలి తీవ్రతను తట్టుకోలేక పోతున్నాం. రాత్రి వేళలో చలి ఇంకా ఎక్కువవుతుంది. సాయంత్రం స్వెటరు లేకుండా బయటకు వెళ్లటం బాగా ఇబ్బందిగా ఉంది. ఉదయం లేచి పనిచేసుకోవాలన్నా బాగా చలి ఉంటుంది. అందుకే చలినుంచి రక్షణకు స్వెటర్లు, రగ్గును కొనుగోలు చేశా.

– వీరబాబు, కవిరాజ్‌నగర్, ఖమ్మం

విక్రయాలతో ఉపాధి..



చలి దుస్తుల విక్రయాలు పుంజుకున్నాయి. కశ్మీర్, ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చి నాణ్యమైన దుస్తులను విక్రయిస్తున్నాం. ప్రత్యేకంగా విక్రయిస్తున్నాం. ఖమ్మం, పరిసర ప్రాంతాల ప్రజలు తమ చలి దుస్తులను ఆదరిస్తున్నారు. 40 ఏళ్లుగా ప్రతీ సీజన్‌లో వ్యాపారం చేస్తున్నాం. ఖమ్మంలో చలి దుస్తుల విక్రయంతో ఉపాధి లభిస్తుంది. మరో నెల రోజుల పాటు చలి దుస్తులకు గిరాకీ ఉండే అవకాశం ఉంది. ఇక్కడ అధికారులు సహకరిస్తున్నారు.

– టామ్‌డింగ్, స్టాల్ నిర్వాహకుడు, టిబెట్

నేడు 'మధుర గాన వాహిని'

ఖమ్మంగాంధీచౌక్: అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 101జయంతి సందర్భంగా ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం సినీ సంగీత స్వర్ణయుగ మధుర గాన వాహిని నిర్వహిస్తున్నట్లు సుదాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ టి వాసుదేవ్, శఠగోపం సుదర్శన్ తెలిపారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు సాలూరి వాసురావు ముఖ్య అతిథిగా హాజరు కానుండగా.. గాయనీగాయకులు బీఏ.నారాయణ, బి.పవన్‌చరణ్, అరుణ్‌కుమార్, టీకేఎస్.ఆదిత్యరంగస్, బీవీఎస్ఎల్.పద్మావతి, సురేఖామూర్తి, శశికళ స్వామి, యస్వీ.రమణ, నాగ స్వర్ణశ్రీ పాల్గొని మధుర గీతాలను ఆలపించి అలరిస్తారని పేర్కొన్నారు. అలాగే, పంచకర్ల హరిశ్రీ ఘంటసాల సంగీత నృత్యం ఉంటుందని, కళాకారులు, కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

24న నెలనెలా వెన్నెల..

భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 77వ నెలనెలా వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబాన్ని ఈనెల 24న నిర్వహిస్తున్నట్టు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్ రావు, ఏఎస్.కుమార్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో వెలగలేరు థియేటర్స్ వారిచే 'సెట్' నాటిక ప్రదర్శన ఉంటుందని, పరుచూరి హిమన్య కూచిపూడి నృత్య ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

నియామకం



సమద్

ఖమ్మం మామిళ్లగూడెం: ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ జిల్లా చైర్మన్‌గా ఖమ్మంకు చెందిన ఎంఏ.సమద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు ధ్యాన్‌పాల్‌సింగ్ శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సమద్ మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్, గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

క్లుప్తంగా

మట్టి తవ్వకాలు నిలిపేయాలని ఆదేశం?

ఖమ్మంఅర్బన్: జిల్లాలో అక్రమ మైనింగ్ రాజ్యమేలుతుండగా, రూ.కోట్ల మేరా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని ఎన్నికల సందర్భంగా విమర్శలు వచ్చాయి. ఈ మేరకు జిల్లాలో మట్టి, ఇసుక తవ్వకాలపై సమీక్షించే వరకు ఎక్కడికక్కడ తవ్వకాలు నిలిపేయాలని ఆయన మైనింగ్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

సీడీసీ చైర్మన్ లీలాప్రసాద్ రాజీనామా

నేలకొండపల్లి: చెరుకు అభివృద్ధి మండలి (సీడీసీ) చైర్మన్ పదవికి బీఆర్ఎస్ నాయకుడు నెల్లూరి లీలాప్రసాద్ రాజీనామా చేశారు. మండలంలోని మంగ్రాజుపల్లికి చెందిన ఆయన రెండేళ్ల క్రితం బాధ్యతలు స్వీకరించగా, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యాన రాజీనామా చేసి ఖమ్మం అసిస్టెంట్ కేన్ కమిషనర్ రవీందర్‌రావుకు లేఖ అందజేశారు. ఈ సందర్భంగా లీలాప్రసాద్ మాట్లాడుతూ తనకు సహకరించిన కమిషనర్, రైతులు, ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

వేధించిన వారిని కఠినంగా శిక్షించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టుకు చెందిన మహిళా జడ్జిపై జిల్లా జడ్జి, ఆయన అనుచరుల వేధింపులు గర్హనీయమని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి.ఝాన్సీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు మహిళా జడ్జి గౌరవప్రదంగా చనిపోయేలా తనకు అనమతి ఇవ్వాలని సుప్రీంకోర్టు సీజేకు లేఖ రాయడం అక్కడి పరిస్థితులను తెలియచేస్తోందన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండే మహిళలకు రక్షణ కరువైందని తెలిపారు. ఇకనైనా స్పందించి బాధ్యులను శిక్షించాలని ఆమె కోరారు.

ఆర్థికసాయం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఓ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న వేదగిరి జాహిత కళాశాల ఫీజు నిమిత్తం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య రూ.12 వేలు అందించారు. శనివారం కళాశాలలో విద్యార్థినికి ఆర్థిక సాయం అందించి మాట్లాడారు. శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించాలి

రఘునాథపాలెం: మండలంలోని బల్లేపల్లి, చెరుకొమ్ము తండా, వేపకుంట్ల, గణేశ్వరం చింతగుర్తి, మంచుకొండ, రాంక్యాతండా, వాంకుడోతుతండాలకు ఆర్టీసీ సర్వీసును పునరుద్ధించాలని కోరుతూ శనివారం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు ఖమ్మం డిపో సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఆవుల మంగతాయి, మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, తిరుపతిరావు, బాన్‌సింగ్ పాల్గొన్నారు.

కేయూ వాలీబాల్ జట్టుకు ఎంపిక

ఖమ్మం స్పోర్ట్స్: కాకతీయ యూనివర్సిటీ వాలీబాల్ జట్టులో డీఆర్ఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన క్రీడాకారుడు ఎస్.కె. రెహమాన్ స్థానం పొందాడు. యూనివర్సిటీ జట్టు తరఫున త్వరలో కర్నాటక రాష్ట్రం బెలగావిలో జరిగే దక్షిణ భారత యూనివర్సిటీ పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ మేరకు ప్రిన్సిపాల్ టి.నాగేశ్వరరావు, ఎఓ బి.వెంకటకృష్ణ, అధ్యాపకులు రెహమాన్‌ను అభినందించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	హాయ్ నాన్న
సాయిరాం	పిండం, జోరుగా హుషారుగా
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	3
వంకాయ	66		10
బెండకాయ	70	పాలకూర	3
పచ్చిమిర్చి	38		20
కాకర	66	చుక్కకూర	3
బీర	66		20
దొండ	70	తోటకూర	3
పొట్లకాయ	36		10
చిక్కుడు	70	గోంగూర	2
గోరుచిక్కుడు	66		10
క్యాబేజీ	20	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	36		10
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	48		30
క్యారెట్	36	పుదీన	1
ఉల్లిగడ్డ	50		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

తప్పుడు ప్రచారం చేయొద్దు..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం పట్టణ లారీ యజమానుల అసోసియేషన్ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు డి.భద్రం మాట్లాడుతూ.. అసోసియేషన్‌కు చెందిన వారు ఇసుక దందా సాగిస్తుందని ప్రచారం చేస్తూ అబాసుపాలు చేస్తున్నారన్నారు. ఇసుక దందాకు అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని, ఆ విధంగా దందా చేసే వారు ఉంటే వారి వ్యక్తిగతమన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో తమ సంఘానికి ఉన్న సంబంధాలను కూడా కొందరు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు



మాట్లాడుతున్న భద్రం, పక్కన సంఘ ప్రతినిధులు

విరుద్ధంగా వ్యవహరిస్తే జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి, సంఘం నుంచి తొలగిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షులు రఘురాం ప్రసాద్, సహాయ కార్యదర్శి ఎస్‌కె.రమ్‌జాన్, కోశాధికారి ఎ.ఉమామహేశ్వరరావు, సభ్యులు, సంఘం మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

నేలకొండపల్లి: పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే ఫిబ్రవరిలో పార్లమెంట్ ను ముట్టడిస్తామని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు హెచ్చరించారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఇకనైనా పరిష్కారంపై దృష్టి సారించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు ఏటుకూరి రామారావుతో పాటు వల్లంచెట్ల భాస్కర్‌రావు, భాస్కర్ రెడ్డి, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్, విష్ణుమూర్తి, కోదండరామారావు, మంకెనపల్లి నరసింహారావు, భాష, కోటయ్య, రామయ్య, ముత్తయ్య ఉన్నారు.

దేవాలయాల్లో చోరీలపై ప్రత్యేక బృందం

నేలకొండపల్లి: దేవాలయాల్లో చోరీల నియంత్రణకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్టు కూసుమంచి సీఐ కె.జితేందర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం సర్కిల్‌లోని పోలీస్‌స్టేషన్‌లో వివిధ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌ల వారీగా కేసుల పురోగతిని పరిశీలించి ఇటీవల జరిగిన దేవాలయాల చోరీలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పలు కేసులకు సంబంధించి జాప్యంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా ఇంటిని వదిలి వెళ్లే వారు ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను లాకర్లలో దాచుకోవాలని సూచించారు. సర్కిల్ లో పెండింగ్ కేసులను శరవేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సైలు బీ.సతీష్, వరాల శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

తిరుమలాయపాలెం: మండల పరిషత్ సమావేశం ఆదివారం ఎంపీపీ బోడ మంగీలాల్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

మంత్రులను కలిసిన నాయకులు



ఖమ్మం సహకారనగర్: మంత్రి తుమ్మలతో రేషన్ డీలర్ల సంఘం నాయకులు



ఖమ్మంమయూరిసెంటర్: పొంగులేటికి శుభాకాంక్షలు చెబుతున్న అప్పిరెడ్డి

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావులను రేషన్ డీలర్లసంఘం నాయకులు శనివారం హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాణోతు వెంకన్న, జానిమియా, పాపారావు, వెంకటరెడ్డి, పాపారావు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ నాయకుడు తుమ్మా అప్పిరెడ్డి హైదరాబాద్‌లో శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆదూరి రాజవర్ధన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

రేపు వినియోగదారుల సదస్సు

కామేపల్లి: కారేపల్లి విద్యుత్ ఉప కేంద్రం ఆవరణలో సోమవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు కామేపల్లి విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్చుట, వోల్టేజీ హెచ్చు తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీస్ రద్దు వంటి సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'హార్వెస్ట్' ప్రిన్సిపాల్‌కు ట్రైల్ బ్లేజర్ అవార్డు




అవార్డు అందుకుంటున్న పార్వతిరెడ్డి

ఖమ్మం సహకారనగర్: బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ నెల 15, 16,వ తేదీల్లో నిర్వహించిన జాతీయ విద్యా కార్యక్రమంలో భాగంగా ట్రైల్ బ్లేజర్ అవార్డును హార్వెస్ట్ ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డికి దక్కినట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు ఉమామహేశ్వరరావు, శ్యామల, నాగేశ్వరరావు, అరుణ దీప్తిఅభినందనలు తెలిపారు.

వనమహోత్సవం

నగరంలోని హార్వెస్ట్ విద్యాసంస్థలైన టెండర్ రూట్స్, స్ప్రింగ్ లీఫ్ పాఠశాల విద్యార్థులు శనివారం వన మహోత్సవానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి మాట్లాడగా, విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలను అభినందించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గీతాంజలి'కి ఎక్స్‌లెన్స్..



అవార్డు అందుకుంటున్న అప్పారావు

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. ఈ విషయాన్ని కరస్పాండెంట్ టి.వి.అప్పారావు తెలిపారు. బ్రెయిన్ ఫీడ్ ఎడ్యుకేషనల్ మ్యాగజైన్ ఆధ్వర్యాన హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో గత ఇరవై ఏళ్లుగా నాణ్యమైన విద్యనందిస్తున్న తమకు అవార్డు అందజేశారని పేర్కొన్నారు. కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్, ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలో గత మూడేళ్ల కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై శనివారం ఓపెన్ ఫోరం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో డీఆర్‌డీఏ ఏపీడీ డి.శిరీష, ఉపాధి హామీ పథకం విజిలెన్స్ అధికారి వేణుమాధవ్, సామాజిక తనిఖీ బృందం రాష్ట్ర రిసోర్స్‌పర్సన్ రమేష్ తదితరులు పాల్గొని నివేదికలు పరిశీలించారు. అయితే, అధికారులు, సిబ్బంది తప్ప ప్రజాప్రతినిధులు, ప్రజలు రాకపోవడంతో సభ తూతూ మంత్రంగా సాగింది. తనిఖీ బృందం తాము గుర్తించిన అంశాలను గ్రామసభలో వివరించగా, అధికారులు వాటిపై సమీక్షించకుండానే ముందుకు సాగారు. మండలంలో సుమారు రూ.13 కోట్ల విలువైన పనులపై నిర్వహించిన ఓపెన్ ఫోరంలో ఎలాంటి చర్చ జరపకపోవడం సరికాదని పలువురు విమర్శించారు. ఇంకుడు గుంతలకు సంబంధించి బిల్లులు చెల్లించకపోవడం, నాటిన మొక్కల్లో తేడాలు, పని చేయని వారి పేర్లు మస్టర్లలో



రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ శిరీష

నమోదు చేయడం వంటి అక్రమాలు వెలుగు చూసినట్లు తెలిసింది. ఈ మేరకు రూ.77,498లకు సరైనా ఆధారాలు లేకపోవడంతో వాటి రికవరీకి ఆదేశించారు. అడిషనల్ విజిలెన్స్ అధికారులు బి.పవన్, శాస్త్రి, ఎంపీపీ భూక్యా గౌరి, వైస్ ఎంపీపీ గుత్తా రవి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ పద్మయ్య నాయుడు, సూపరింటెండెంట్ జానీమియా తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సంచార ఉచిత వైద్యసేవలు అందించినట్టు సొసైటీ చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ తెలిపారు. శనివారం ఖమ్మంలోని చర్చి కాంపౌండ్ లో సేవలను ఆయన ప్రారంభించారు. ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సంస్థ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, డాక్టర్లు హరినాథబాబు, నర్సింహరావు, సంస్థ సభ్యులు సాదినేని జనార్దన్‌రావు, సూర్యప్రకాశ రావు , నారాయణరావు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కామేపల్లి: కొత్తలింగాల హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యాన పాతలింగాల గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య మేళా వైద్యశిబిరం విజయవంతమైంది. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో స్థానికులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎంఓ వైష్ణవి, హెచ్‌ఏ శ్రీనివాసులు, ఏఎన్ఎం బి.సక్కుబాయి, బి.సునీత, ఆశ శైలజ పాల్గొన్నారు

కోదండరాంకు సన్మానం

ఖమ్మంరాపర్తినగర్: టీజేఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమనేత కోదండరాంకు శనివారం సన్మానించారు. రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస రావు, గోపగాని శంకర్‌రావు, ధర్మాజీస్, జంగిపల్లి రవి, ఎస్‌కె.సర్దార్, సత్యనారాయణ, ఎం.వినోద్, నాగరాజు, రాగం పాపారావు పాల్గొన్నారు.

వీఆర్ఓల సంఘం ఆధ్వర్యంలో..

ఖమ్మం సహకారనగర్: ప్రొఫెసర్ కోదండరాంను వీఆర్ఓ సంఘం నాయకులు కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావ, నాయకులు నాగుల్‌మీరా, చీమల నాగేంద్రబాబు, ధరావత్ భాస్కర్, శీలం నరేంద్రప్రసాద్, బంకా భాస్కర్, బాలరాజు, విజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదండరాంను కలిసిన కాంగ్రెస్ లీగల్ సెల్

ఖమ్మం లీగల్: ఖమ్మం కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు జమ్ముల శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రొఫెసర్ కోదండరాంను కలిశారు. ఆకుల శేఖర్ బాబు, మద్దెల వెంకటేశ్వర్లు, శ్రీనివాస రావు, బత్తుల బసవ పున్నయ్య, మరీదు రామారావు , వెంకటేశ్వరరావు, రవీంద్ర పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఈనెల 20న నిర్వహించనున్న చలోఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను శనివారం నగరంలోని త్రీటౌన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగహక్కుల దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉపకులాలు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈశీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీను, కోటేశ్వరరావు, నాగమణి, ప్రకాశ్‌బాబు, వెంకన్న, ముత్తయ్య, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: మరమ్మతుల, చెట్టకొమ్మల తొలగింపు కార్యక్రమంలో భాగాంగా ఖమ్మం టౌన్ -1 సెక్షన్ పరిధిలోని 33/11 ప్రకాష్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలో ప్రాంతాలకు ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ ఆపరేషన్స్ మాల్విక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాష్‌నగర్ ఆటోస్టాండ్, పరుచూరి వారి వీధి, బీజాల వారితోట, జహీర్‌పుర స్కూల్ లైన్, కోల్డ్ స్టోరేజీ లైన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

బాలయేసు దేవాలయ వార్షికోత్సవం

కామేపల్లి: కొత్తలింగాల గ్రామంలోని అద్భుత బాలయేసు దేవాలయ 13వ వార్షిక మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్, ఖమ్మం పీఠ అపోస్తలిక పాలనాధికారి డీడీ ఉడుమల బాల పాల్గొన్ని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విచారణ గురువులు మారియో, జయరాజు, నిలప్ప, సుందర్, పగిడిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ వేడుకల్లో ఉడుముల బాల